తెల్లకాగితంపై విక్రయాలు చెల్లవు

కోర్టులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

నర్సాపూర్,అక్టోబర్ 28 : ప్రజలు స్థిరాస్తులను కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, బాండు పేపర్లు, తెల్లకాగితాలపై విక్రయనామా రాసుకుంటే చట్టరీత్యా చెల్లవని జూనియర్ సివిల్ జడ్జి అనిత అన్నారు. శనివారం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ కోర్టు ఆధ్వర్యంలో చట్టాలపై న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసింది. ప్రజలు స్థిరాస్తులను రికార్డులను సరిచూసుకొని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అవసరానికి డబ్బు అప్పుగా తీసుకున్నప్పుడు ప్రామిసరీ నోటు రాయించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, న్యాయవాదులు జాఫర్ ఆలీ, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

మెదక్ కలెక్టరేట్‌లో వాల్మీకి జయంతి

వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

మెదక్ అర్బన్, అక్టోబర్ 28 : కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి కలెక్టర్ రాజర్షిషా పూలమాల వేసి నివాళులర్పించారు. మహర్షి వాల్మీకి అలోచన విధానం గొప్పదని, సమాజానికి విలువైన గ్రంథాలను అందించారన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి శంకర్, సహాయ అభివృద్ధి అధికారి నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.

'వనదుర్గ' ఆలయం మూసివేత

దుర్గామాత ఆలయాన్ని మూసివేస్తున్న అధికారులు, పూజారులు

పాపన్నపేట, అక్టోబర్ 28 : ఏడుపాయల దుర్గాభవానీ మాత ఆలయాన్ని చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకొని శనివారం మూసివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఆలయాన్ని మూసి, ఆదివారం ఉదయాన్నే సంప్రోక్షణ నిర్వహించి, భక్తులకు పునర్దర్శనం కల్పిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు శంకర్‌శర్మ, మురళీ మనోహర్‌చారి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోరుకు సన్నద్ధం

- నేడు నర్సాపూర్‌కు మంత్రి హరీశ్‌రావు రాక
- 8 మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం
- మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

నర్సాపూర్, అక్టోబర్ 28 : నర్సాపూర్ పట్టణానికి ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు ఆదివారం పర్యటిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి ఆధ్వర్యంలో జరుగనుంది. నర్సాపూర్‌లోని చాముండేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకి సమావేశం ఉంటుందని వెల్లడించారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి కార్యకర్తలకు మంత్రి హరీశ్‌రావు దిశానిర్దేశం చేయనున్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

ఏర్పాట్లను పరిశీలించిన బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

నర్సాపూర్‌లోని కంజర్ల యాదవ్ ఫంక్షన్ హాల్‌లో మంత్రి పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి పరిశీలించారు. వీరి వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ నయామొద్దీన్, వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, షేక్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు ఎంపీటీసీ శివకుమార్ రాజీనామా

- త్వరలో బీఆర్ఎస్‌లో చేరిక

చిన్నశంకరంపేట, అక్టోబర్ 28 : ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఉప్పలపు శివకుమార్, వార్డు సభ్యుడు గంగుల నరేశ్, ఆకుల స్వామి, నరేశ్, వెంకటేశ్‌తోపాటు 20 మంది కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా శివకుమారు మాట్లాడుతూ.. కష్టపడిన పని చేసిన కార్యకర్తలకు కాంగ్రెస్‌లో సరైన గుర్తింపు లేదన్నారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నామని, త్వరలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతామన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి విజయానికి కృషి చేస్తామని శివకుమారు పేర్కొన్నారు.

'నామినేషన్ల'కు పకడ్బందీ ఏర్పాట్లు

- ఆర్వో కార్యాలయాల్లో ఏర్పాట్లు చేయాలి
- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా
- అత్యవసర శాఖల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్

సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా

మెదక్ అర్బన్, అక్టోబర్ 28: నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియను సీసీ కెమెరాల సమక్షంలో నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడు తూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ ప్రక్రియ ముగిసేవరకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు సూచికను ఏర్పాటు చేసి ఇతరులను ఎవరిని ప్రవేశించకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ వేసేవారితోపాటు మరో నలుగురిని అనుమతించాలన్నారు. 11 గంటలకు ముందు, మధ్యాహ్నం 3 గంటల తర్వాత నామినేషన్లు స్వీకరించొద్దన్నారు. నామినేషన్ల పరి శీలన ఎప్పుడు? ఎక్కడ నిర్వహిస్తారనే? సమాచారం అభ్యర్థులకు తెలియజేయాలని, అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి అభ్యర్థుల వ్యయ సమాచారాన్ని ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అభ్యర్థుల వ్యయ వివరాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేశ్, జడ్పీ సీఈవో శైలేశ్, డీఆర్వో పద్మ, ఆర్డీవోలు జయచంద్ర, రాజేశ్వర్, శ్రీనివాస్, రిటర్నింగ్ అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

అత్యవసర సేవల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

అత్యవసర సేవల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రాజర్షిషా సూచించారు. పోస్టల్ బ్యాలెట్‌ను విద్యుత్, అగ్నిమాపక, రవాణా, బీఎస్ఎన్ఎల్, రైల్వే, వైద్యశాఖ సిబ్బందికి కల్పించినట్లు తెలిపారు. నవంబర్ 7లోపు నిర్ణీత ఫారం -12(డీ) పూర్తి చేసి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు అందజేయాలని సూచించారు. సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్‌లో కలెక్టర్ అత్యవసర సేవల పరిధిలోకి వచ్చే శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 80 ఏండ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యాంగులు, కొవిడ్ బాధితులు ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. అత్యవసర సర్వీసులకు చెందినవారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఫారం-12(డీ) పరిగణలోకి తీసుకుని పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం కల్పిస్తామన్నారు. ఫారం-12(డీ) దరఖాస్తులు నోడల్ అధికారి లేదా రిటర్నింగ్ కార్యాలయం లేదా ఎన్నికల సంఘం వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఆర్వో కార్యాలయానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్‌పై ఓటు వేయాల్సి ఉం టుందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్, నోడల్ అధికారి, అత్యవసర సర్వీసుశాఖల అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNEY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

BUSINESS OFFER

★ ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050

WANTED

★ CIVIL Site Engineer with Experience 5 years. Job Location: Chanda Nagar. Contact: +91 9912990546.
NT-Narsa Reddy

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చందంపేట ఎంపీటీసీని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న గంగాపూర్ గ్రామానికి చెందిన యువకులు

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో చేరిన కాంగ్రెస్ నాయకులు

మెదక్ అర్బన్, అక్టోబర్ 28: మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. చిన్నశంకరంపేట, హవేళీఘనపూర్ మండలాల్లో హస్తం పార్టీ ఖాళీ అయ్యే పరిస్థితి వచ్చిం ది. చిన్నశంకరంపేట మండలం చందంపేట ఎంపీటీసీ శివకుమార్, రుద్రారం గ్రామంలో కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు నరేశ్ తోపాటు 80 మంది నేతలు, కార్యకర్తలు శనివారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మెదక్ మండల పరిధిలోని శివాయిపల్లి, కొంటూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నిజాంపేట మండలానికి చెందిన 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు.

బీఆర్ఎస్‌లో చేరిన గంగాపూర్ యువకులు

కాంగ్రెస్ పార్టీ హవేళీఘనపూర్ మండల మహిళా అధ్యక్షు రాలు బండి శోభ ఆధ్వర్యంలో గంగాపూర్ నుంచి 50 యువకులు పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ పద్మక్క విజయానికి కృషి చేస్తామన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657